

శ్రీకృష్ణజననం

పి. గణపతిశాస్త్రి

చంటిపిల్ల హఠాత్తుగా అర్ధరాత్రి వేళ నిద్ర మేలుకుని సన్నగా, నీరసంగా, జాలిగా ఏడుపుమొదలుపెట్టింది.

'అమ్మా !'

'అమ్మా ! ...

క్రమక్రమంగా ఆ ఎడతెగని ఏడుపు శ్రుతిమించి రాగాన పడింది.

పొద్దున్న లేచింది మొదలు రాత్రి బాగా చీకటి పడేదాకా భర్తకీ, పిల్లలందరికి అన్నాలు పెట్టి, కంచాలెత్తి, ఇల్లంతా కడిగి సొమ్మసిల్లి అదమరిచి నిద్రపోయిన ఇల్లాలు సోమిదేవమ్మ కళ్ళు నులుముకుంటూ లేచింది.

'అయ్యో ! రామా ! చచ్చే చావొచ్చి పడిందే నాకు ! ఎందుకే అల్లాగ ఏడుస్తావు ? ఎక్కడున్నావే !'

ఇల్లంతా కటిక చీకటి. పసిపిల్ల కాక మిగిలిన పిల్ల లందరు ఆ చీకటి గుయ్యారంలో నాలుగు వైపుల అడ్డదిడ్డంగా అస్తవ్యస్తంగా చింకి చాపల మీద పడుకుని నిద్రపోతున్నారు. వీధిలో పెద్ద గాలిదుమారం లేచిన చప్పుడు హోరుమని మారు మోగింది.

చంటిపిల్ల తల్లి గదమాయింపుతో మరింతగా గొంతెత్తి ఏడ్చింది. సోమిదేవమ్మ తడుము కుంటూ వెళ్ళి పిల్లని దగ్గరికి తీసుకుని 'ఎందుకే అంకానమ్మలాగ అలాగ ఏడుస్తావు ? ఏం కావాలి ? అని మళ్ళీ గద్దించింది.

'పాలే !'

ఎంతో దీనంగా ఆక్రోశించింది. పసిపాప తల్లి లైటు వెయ్యాలని స్విచ్చి నొక్కింది. కాని దీపం వెలగలేదు. గాలిదుమారంతో ఆ రాత్రి వీధి వీధి అంతా అంధకార బంధురమే. ఇంట్లో లైట్లన్ని ఆరిపోయాయి. సోమిదేవమ్మ ఎలాగో అలాగ పాల సీసా అందుకుని పిల్ల నోటి కందించింది కాని ఆ పసిపాప ఎంత బలిమాలినా తాగలేదు అదే పనిగా ఏడ్చింది ప్రాణం విసిగి సోమిదేవమ్మ గట్టిగా ఒకటి వడ్డించింది ఇల్లెగిరిపోయేలా ఆ పసిపాప ఒకటే ఏడుపు

ఆ గొడవతో మిగిలిన చిన్నపిల్లలంతా మేలుకున్నారు. 'అమ్మా ! !' అంటూ ఒకే గొంతుతో రాగాలు మొదలుపెట్టారు. అయినా ఆ యిల్లాలు ఎంతో ఓపికతో సముదాయించింది. కాని వాతగా గుకోలేగు. ఆ యాతన భరించలేక ఒక

ళ్లిద్దరి వీపులమీద గట్టిగా తగిలించింది. అంతలోనే పిల్లల్ని కొట్టినందుకు ఎంతో నొచ్చుకొని బుడి బుడి ధీర్ఘాలు తీసింది ఆ గందరగోళంతో ఆ గదిలో ఇంకొకచోట మేను వాల్చిన వాసుదేవరావు చిరాకుతో, విసుగుతో లేచి కూర్చున్నాడు.

'ఏమిటే ఆ గొడవ ? అనవసరంగా పిల్లల్ని ఎందుకు కొట్టుకుంటావు ?'

'అవును ! మీకేం తెలుస్తుంది. నా బాధ ! పొద్దున్ననగా వెళ్లి రాత్రి కింటికి జేరుకుంటారు ! ఇక ఇంట్లోవాళ్లేమయిపోయినా బొత్తిగా పట్టించుగోరు ! చంటిపిల్ల ఒకటే ఏడుపు ! ఎందుచేతో గాని పాలు తాగడంలేదు ! నాకు ఒంట్లో బాగుండలేదు జ్వరం తగిలినట్టుంది ... ఇదేం మంకుపట్టో గాని పాప గుక్కెడు పాలయినా తాగలేదు. నన్నొక్క నిమిష మయినా నిద్రపోనీయడంలేదు !'

ఆమె గొంతులో గద్గదిక బాగా బరువై చిక్కుపడింది. వాసుదేవరావు లేచి తడుముకుంటూ వెళ్లి పిల్లల్ని అందరిని నెమ్మదిగా బుజ్జగించి మళ్లీ చింకి చాపలమీద పడుకోబెట్టాడు పసిపిల్లని ఎత్తుకుని అటు యిటు తిప్పి ఎలాగో అలాగ వూరుకోబెట్టాడు. పాలసీసా అందించాడు. తాగలేదు తల్లి బతిమాలి బామాలి అందిస్తే రెండు మూడు గుక్కలు తాగింది. పక్కమీద పడుకోబెట్టి కొంతసేపు జోకొట్టిన తరువాత కళ్లు మూసుకుని నిద్రపోయింది.

పిల్లల ఏడుపుల గొడవతో బాగా దిగాలుపడి అలిసిపోయిన సోమిదేవమ్మ గుడ్ల నీరు గుక్కుకుంటూ అలాగే పక్కమీద మేను వాల్చింది. వాసుదేవరావు తిరిగి నిద్రపోవాలని ప్రయత్నించాడు. కాని కంటికొక్క కోడి కునుకయినా పట్టలేదు కిటికీ తలుపుల సందులలోనించి గాలి హోరు రంయుమని ప్రతిధ్వనించింది నాలుగయిదు నల్లనల్లని బూజు లతని పక్కమీద పడ్డాయి తేళ్లో, జెర్రులో, బల్లులో అని ఉలిక్కిపడ్డాడు. కాని అంతటి ప్రమాద మేమి జరగలేదు ! లోలోపల అద్దె యింటి ఆసామీని గట్టిగా తిట్టుకున్నాడు తను పనిచేస్తున్న కలెక్టరాఫీసులో పై అధికారి నొకసారి తలుచుకుని ఉసూరుమని ఒక వేడి నిట్టూర్పు విడిచిపెట్టాడు. నిరంతర మనోవ్యాధులవల్ల ఎన్ని ఏళ్లు పైబడ్డాయో అని ఆలోచించడానికి కూడా అతనికి తీరికలేదు ఇంచుమించుగా ఏభై ఏళ్లు దాటిపోయాయేమో ! ఆఫీసులో గుమాస్తా గిరీ వల్ల జీతం అంతగా పెరగలేదు గాని సంతానం సంఖ్య క్రమక్రమంగా ఇనుమడించింది

పెళ్లి అయిన తరువాత ప్రతి ఏట అతనికి కలిగినవాళ్లు అయిదుగురు ఆడపిల్లలే ! పాపం ఆ సంగతి ఇరుగు పొరుగులంతా ఎంతో విడ్డూరంగా చెప్పుకున్నారు. వారిలో కొందరు లోలోపల సంతోషించారు మరికొందరు కొంచెం జాలి పడ్డారు. మాటిమాటికి వచ్చే కానుపులతో సోమిదేవమ్మ ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది. ఎన్నటికి తరగని సంసార జంజాటంతో అప్పటికే వాసుదేవరావు అయిదు ప్రాణాలు అడుగంటాయి. ఏనెల కానెల గడిచి గట్టెక్కడమే గగన మయిపోయింది. అప్పైన ఇటీవల ఆఫీసు ఉద్యోగం ఉంటుందో వూడుతుందో అన్న సమస్యలో పడింది. ఎన్ని ఏళ్లు పనిచేసినా ఆ ఉద్యోగం ఖాయపడలేదు. అనాటి కానాటికి భార్య ఆరోగ్యం పాడవడంతో సంతాన నిరోధ ప్రక్రియ లేవయినా అవలంభించక తప్పదని నిశ్చయించుకున్నాడు. కాని ఈసారి అయినా కాస్త మొగ మొలక బయుటదేరక పోతుందా ? అన్న కొనవూపిరి వంటి ఆశతో ఉపేక్షించాడు. దానికి సోమిదేవమ్మ ఉబలాటంతోబాటు గట్టి పట్టుదల కూడా తోడుపడింది. కాని దురదృష్ట వశాత్తు ఆ తరవాత పుట్టినవాళ్లిద్దరు ఆడపిల్లలే అయి వూరుకున్నారు.

అప్పటికి అతనికి మగ సంతానం కలగగలదన్న ఆశ పూర్తిగా క్షీణించింది. సోమిదేవమ్మకిక మళ్లీ కానుపు వస్తే ప్రాణాలతో బ్రతికి బయుట పడడం కూడా కష్టమే అని లేడీ డాక్టరు గట్టిగా హెచ్చరించింది. సగం నెరిసిన తలతో, లావుపాటి పెద్ద కళ్లద్దాలతో, బక్కచిక్కి గుడ్లగూబలా వికృతంగా తయారయిన అతని ముఖంలో అంతులేని దైన్యం, నిరాశ, నిస్పృహ, నిరుత్సాహము, మథన సదాతాండవించాయి. వాసుదేవరావు సన్నగా కొంచెం పొడుగ్గా రివటలా గాలికి అల్లల్లాడుతూన్నట్టుంటాడు. సంసారం సాగరం మధ్య దాకా ఈదుకువచ్చి ఇక ఈదలేక కాళ్లు తేలవేసి కొట్టుమిట్టాడుతున్నట్టు ఎప్పుడు ఏదో ఆలోచిస్తూ బాగా పరధ్యానంగా ఉంటాడు. ఒక్కొక్కప్పుడు లోలోపలి స్వగతాలు బాగా పైకి వినబడేటట్టు పలుకుతూండడం కద్దు

ఉండి ఉండి హోరుగాలి కిటికీ తలుపులలో నుంచి సన్నగా మూలిగింది. సోమిదేవమ్మ గొంతులోనించి కూడా అలాంటిదే ధ్వని వినపడింది.

'ఎందు కలాగ మూలుగుతావు ? తల నెప్పిగా ఉందా ?'

ఆమె ఆ ప్రశ్న కేవిధంగాను ప్రతి సమాధానం చెప్పలేదు. తన కుటుంబ పరిస్థితి తలుచుకోగానే రావుకి గుండెమీద కుంపటి పెట్టినట్టయింది. ఏడుగురు ! ఏడుగు రాడపిల్లలు ! పెద్ద పిల్లకి అప్పుడే పెళ్లిఈడు వచ్చేసింది. ఆ అమ్మాయి తరవాత నలుగురు పిల్లలు స్కూల్లో చదువుకుంటున్నారు. ప్రతిదినము పెరిగిపోతున్న బాధ్యతలు, ధరలతో ఏపూట కాపూట 'మరి ముందు మాటేమిటి ?' అన్న ప్రశ్న అతని నొక పెద్ద పీడకలలా పట్టుకుని వేధించింది. సోమిదేవమ్మ పరిస్థితి తలుచుకుంటే గుండెలో అంతకన్న పెద్ద అలజడి బయులుదేరింది.

వివాహమయిన కొత్తలో అతనికి భార్య చాదస్తం, పేరు బొత్తిగా నచ్చలేదు. 'సోమిదేవమ్మేమిటి ? అమ్మమ్మలాగ ?' అని నవ్వుకున్నాడు. ఆ రోజుల్లో ఆమె పుష్టిగా ఎంతో నాజూకుగా కలకలలాడుతూ ఉండేది. ఇరుగు పొరుగమ్మలందరిచేత 'అచ్చంగా సినీమాస్టారేనే !' అనిపించుకుంది. కట్నాలమాట, కానుకలమాట ఎలాగున్నా ఆ అమ్మాయినే తప్ప ఇంకెవరినీ పెళ్లాడనని వాసుదేవరావు గట్టిగా పట్టుపట్టాడు. వివాహమయిన తరువాత రెండు మూడేళ్లదాకా దేవికారాణి అనీ, రాణి అనీ, చిత్ర చిత్రమయిన ముద్దు పేరులతో పిలచేవాడు. అనాటి దేవకీరాణి ఈనాటికి బాగా చిక్కి శల్యమై వట్టి అనాకారిలా అచ్చంగా సోమిదేవమ్మలా తయారయింది. పెళ్లినాడు పెట్టిన నగలన్నీ పిల్లల చదువులకనీ, పురుళ్ళకనీ పుణ్యాలకనీ హారతి కర్పూరంలా హరించుకుపోయాయి. చాకలి నాలుగు రోజులపాటు ఆలస్యం చేస్తే మాసిపోయిన చీరలతోనే కాలక్షేపం చేస్తోంది ఇటీవల తను ఒక మంచి చీర కూడా కొనిపెట్టలేకపోయాడు రావుకి భార్యమీద తన మీద ఎంతయినా జాలి కలిగింది. కాని ఏమి చెయ్యగలడు ? దగ్గరికి వెళ్లి ఎంతో ఆప్యాయంగా ఓదార్చాడు.

'పిలిచినా మాట్లాడవేమిటి ? ఎందు కలాగ మూలుగుతున్నావు? మళ్లీ నడుం నెప్పిగాని వచ్చిందా?'

'అవును. మొన్నటి నుంచి వాంతులు, నడుం నెప్పి పట్టుకున్నాయి.'

మళ్లీ నీరసంగా మూలిగింది సోమిదేవమ్మ. ఆ సమాధానంతో అతని నడినెత్తిమీద పెద్ద పిడుగు పడ్డట్టయింది. తిరిగి కానుపు వస్తే మరి బ్రతకడం కష్టమని గట్టిగా బెదిరించింది. లేడీ డాక్టరు. అలాంటి అనుమాన మేదయినా కలిగిందా ?

'ఇదేమిటి ? నేను తెచ్చిన మందు, మాత్రలు జాగ్రత్తగా పుచ్చుకోవడంలేదా ?'

సోమిదేవమ్మ ఉసూరుమని నిట్టూర్చింది. 'పుచ్చుకోకేం ? పుచ్చుగుంటూనే ఉన్నాను. ఇక భయంలేదని ఎంతో సంబరపడ్డాను..... ఏమి చెయ్యను ? నా దురదృష్టంకొద్ది మళ్లీ ఇంతలోనే ఇది దాపరించింది. ఇక నా పని అయిపోయిందన్నమాటే ? మరి నేను బతగను.'

తన తరవాత పిల్లలు, భర్త ఏమయిపోతారో అన్న దిగులుతో సోమిదేవమ్మ గుడ్ల నీరు గుక్కుకొన్నది. అయితే వాసుదేవరావు 'ఇంతమాత్రానికే బెంబేలుపడిపోవాలా ? భయంలేదులే ! ఇంతకి మించిపోయిందేమి లేదులే !' అని కొంచెం గట్టిగా భర్తవసా ఇచ్చాడు. కాని, అతని గుండెల్లో అప్పుడే గుబులు బయులుదేరింది ఇల్లాలికి ఈసారి కానుపు రాకుండా రావు ఏవేవో మందులు, మాకులు వాడుతూనే ఉన్నాడు అలాగలాగ రెండు మూడు నెలలు గడిచేసరికి అతనికి కొంచెం అనుమానం కలగకపోలేదు. కాని ఆమె శరీరంలో ఏర్పడిన అతి నీరసంవల్ల అటువంటి పరిస్థితి ఏర్పడినదనీ, మరి భయంలేదనీ సమాధాన పడ్డాడు. లేడీ డాక్టరు కూడా అతనితో ఏకీభవించింది

ఇక ఇప్పుడు కొంచెం సూచనలు కనబడగానే వెంటనే భార్యని డాక్టరమ్మ దగ్గరికి తీసుకువెళ్లాడు. ఆమె మాటిమాటికి కళ్లజోడు సరి చేసుకుంటూ జాగ్రత్తగా పరీక్ష చేసింది. అవి గర్భసూచనలే అని నిశ్చయించింది. ఇక సంతాన నిరోధ ప్రక్రియ లేవయినా చేస్తే తల్లి ప్రాణాలకే మోసం రావచ్చునని భయపెట్టింది. కాని కొంత తేలిక మందు వాడితే ప్రాణాపాయం కలగకుండా ప్రస్తుత ప్రమాదం తొలగిపోతే పోవచ్చునని తిరిగి కొంచెం ధైర్యం చెప్పింది

ఆ సలహాతో రావుకి సుడిగుండంలో పడి మునిగిపోతున్న మనిషి కొక గట్టి పట్టు దొరికినట్టనిపించింది డాక్టరమ్మ మళ్లీ మందులేవో ఇచ్చింది. వారం రోజులు గడిచాయి కాని ఫలితం కనబడలేదు. ఎంతగా ప్రయత్నించినా అతని సంకల్పం ఫలించలేదు. డాక్టరు మరి తన వల్ల కాదని నిష్కర్షగా చెప్పివేసింది. అంతకన్న తీవ్రమయిన మందు

34 వ పేజీ చూడండి

కృష్ణ జననం

23వ పేజీ తరువాయి

విధి వాడినా ప్రమాదం తప్పదని నొక్కి నొక్కి చెప్పింది ఇప్పటినించి జాగ్రత్తపడి టానిక్కులు అవ్వి ఇప్పిస్తే, దైవం చల్లగా చూస్తే, ఎలాగో ఆ గండం గడిచి ఒడ్డున పడవచ్చునని సలహా యిచ్చింది

కాని భార్య పరిస్థితినిబట్టి అతనికేమాత్రము ధైర్యం కలగలేదు ఎడపిల్ల పురిటికి ప్రహ్మ ప్రళయంమీద ప్రాణాపాయం తప్పింది సరే కానున్నదేమో కాకమానదని గుండె రాయి చేసు కున్నాడు రావు అతి కష్టంమీద అప్పుచేసి భార్యకి మందులు అవ్వి కొన్నాడు అయినా ఆనాటి కానాటి కామె బాగా నీరసించిందే కాని కొంచె మైనా కోలుకోలేదు మళ్లీ కొన్ని ఖరీదయిన మంచి మందు లేవో కొన్నాడు అలాగలాగ తొమ్మిది నెలలు గడిచిపోయాయి రావుకి తానున్న మహా పట్టణంలో అవసరం వస్తే కాస్త ఆదుకునే ఆత్మీయు లెవ్వరు కనబడలేదు అందుచేత ఆస్పత్రిలో చేర్పించాలని ఆలోచించాడు కాని ఇంటి దగ్గిర గంపెడు పిల్లలతో నిభాయించుకోవడ మెలాగ ?

సోమిదేవమ్మకి కూడా ఆస్పత్రిలో చేరడం బొత్తిగా సరిపడలేదు తన కేమయినా అపాయం వస్తే పిల్లల్ని, పెనిమిటిని కాస్త దగ్గిరగా కళ్లారా చూసుకునే అదృష్టం కూడా పట్టదేమో అని కంటనీరు పెట్టుకుంది ససేమిరా ఆస్పత్రిలోకి అడుగు పెట్టనంది అక్కడ ఎవరు తిన్నగా చూడ రని మొండికేసి కూర్చుంది వెనకటిసారి ఆస్పత్రిలో చేరడం మూలానే తన కంతటి యిబ్బంది కలిగినట్టు మొరపెట్టుకుంది

రావు కేమి పాలుపోలేదు తిరిగి డాక్టరమ్మ దగ్గిర తన గోడు వెళ్ళబోసుకున్నాడు ఆమె తన అసమర్థత బయటపెట్టడాని కిష్టపడలేదు ఎలాగో అలాగ శ్రమపడి తనే మాట దక్కించ గలనని ధైర్యం చెప్పింది అంతగా అవసరమయితే ఆస్పత్రికి తీసుకు వెళ్లడం అంత కష్టం కాదని నచ్చజెప్పింది ఆమె అంతగా ఆసరా ఇస్తానన్న తరు వాత అతని కదే మంచి మార్గమని తోచింది ఇంకొక గత్యంతరం లేకపోవడం కూడా దానికొక ప్రధాన కారణమే ఉజ్జాయింపుగా వారం పది రోజులలో పురుడు వస్తుందనగా ఆఫీసు అధికా రిని సెలవడిగాడు ఆయన ఏ ధోరణిలో ఉన్నాడో గాని ఒట్టే తటపటాయించలేదు 'భార్యకి పురిటిరోజు లయితే మధ్యన నీ కెందు "య్యా సెలవు ?' అని చమత్కరించి అడ్డు చెగలేదు అడిగిన వెంటనే సెలవు మంజూరు చేశాడు

సెలవు పెట్టిన తరువాత అప్పుడే వారం రోజులు గడిచిపోయాయి ఏడవనాటి మధ్యాహ్నం నించి ప్రపంచం అంతా ఒకే గొంతుతో మూలుగు తున్నట్టు విధి విరామంలేని ముసురు పట్టుకుని వేధించింది ఇబ్బందులన్నీ ఏకమై మీద విరుచుకు పడడం రావు కింతకు మునుపే బాగా అనుభవం లోకి వచ్చింది అందుచేత ఆవేళే నొప్పులు ప్రారం భిస్తాయేమోనని ఎంతో దిగులుపడ్డాడు

సోమిదేవమ్మ ఆనాటివేళ పొద్దుటినించి తేలిక గానే తిరిగింది కాని దీపాలవేళ నొప్పులు ప్రారంభమయ్యాయి మధ్య మధ్యన కొంచెం తగ్గినా క్రమక్రమంగా ఎక్కువయ్యాయి పూచలు విరిగిన గొడుగు విప్పి ఎదురుగాలిలో అతి ప్రయాస మీద ఎత్తిపట్టుకుని మంత్రసాని యింటికి, డాక్ట రమ్మ భవంతికి పరుగులు పెట్టాడు రావు ఇంటిలో పిల్లల నందరిని సముదాయిస్తూ అవసరాలకి ఆదు కునే భారం పెద్దమ్మాయి మీద పడింది

చిన్న ముసురు క్రమక్రమంగా చినికి చినికి గాలివాన అయింది హోరు గాలికి కిటికీ తలు పులు మాటిమాటికి టపటప కొట్టుకున్నాయి ఒక్కసారిగా లైట్లన్నీ ఆరిపోయాయి పిల్లలంతా ఎంతో బెంబేలుపడి దిగాలుపడి కూర్చున్నారు రావు

కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం కాకుండాకూడా కాపాడుకోండి!

ఎందుకంటె ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియ చేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి దాని సచేతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు ఎందుకంటె చాల తీపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి

మీకు పొడరు కావాలంటే ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు ఒక డబ్బా నెలలు వస్తుంది

కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటె

- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును



నోరు ఎక్కువ శుభ్రముగా తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

DO G 33 TEL

హారికిన్‌లాంతరు, పెట్టెలో దాచిపెట్టుకున్న కొవ్వొత్తులు వెలిగించాడు.

అంతలోనే లైట్లన్నీ వెలిగాయి. అమ్మయ్యా! అనుకున్నాడు. అరుగుమీద చతికిలపడి భార్య అరచినప్పుడల్లా గుండె చేత్తో పట్టుకున్నాడు. ఒక్కొక్కసారి మెరుపు మెరిసినప్పుడు అతని కెదురుగా స్తంభంమీద ఉన్న బల్లి కళ్లు రెండు తళతళ మెరిశాయి. వానలో తడుస్తున్న పొరుగింటి ఆవు అంబా అని అరిచింది. బొద్దింకలు వెలుతురు భరించలేక హఠాత్తుగా అటు ఇటు పరుగులు పెట్టాయి. చలిచీమలబారు ఆ లోకాందోళన తనకేమి పట్టనట్టు నిర్లిప్తంగా, నిటారుగా సాగిపోయింది. వాన నీళ్లు చూరులలోంచి ధారలు కట్టి ప్రవహించాయి. అతని నడినెత్తిమీద టపటపమని నాలుగైదు చినుకులు పడ్డాయి. అంతలోనే సోమిదేవమ్మ కెవ్వుమని కేక పెట్టింది. రావు ఉలిక్కిపడి లేచి నిలుచున్నాడు. తిరిగి తమాయించుకుని కూర్చుని ఎడతెగని ఆలోచనలో పడ్డాడు. భార్య ఆ గండం గడిచి బయట పడుతుందో పడదో అన్న భయం అతని నవనాడులు కుంగదీసింది.

చిన్నతనంలో క్రమక్రమంగా తల్లిదండ్రులిద్దరు గతించినప్పటినించి అతని జీవితం అంతా ఇంచుమించుగా కష్టాల నిచ్చెన మెట్లెక్కుతూన్నట్లే గడిచిపోయింది. రెండు మూడు సారులు స్కూలుఫైనలు తప్పి మరి గత్యంతరంలేక కోమటి గుమాస్తాగా కుదురుకున్నాడు. ఆ ఉద్యోగం అట్టే కాలం నిలవలేదు. ఆ తరవాత అతనికి అధమం రెండేళ్ల కొకసారి అయినా పొట్ట చేత్తో పట్టుకుని ఉద్యోగంకోసం పాకులాడడం తప్పలేదు. మరి కొంతకాలానికి కలెక్టరాఫీసులో అటెండరు పని దొరికింది.

రావు చాలా భయస్థుడు. ప్రతి చిన్న పై అధికారికి అగ్గగ్గలాడిపోతూ హడలిపోతూంటాడు అయినా అతనికి జీవితంలో 'రేపటి మాటేమిటి?' అన్న భయం తప్పలేదు. తలుచుకొంటే అతనికి కిన్నాళ్లనించి గడిచిన జీవితం అంతా భయంకర కారాగారంలా కనిపించింది. అది ముందు ముందు ఇంకా పరమ దారుణంగా పరిణమించేటట్టుంది 'తండ్రీ! ఏడుకొండలవాడా! నా కెన్నటికయినా ఈ ఖైదులోనించి విడుదల అన్నమాట వినబడుతుందా?' అని మనస్సులో ఎలుగెత్తి ఆక్రోశించాడు. రెండు చేతులు పైకెత్తి నమస్కరించి భార్య సుఖంగా బయటపడాలని ఆపద ముడుపు మొక్కుకున్నాడు. అదే సమయంలో ఇంటిలో ఎడపిల్ల ఏడుపు వినబడింది.

అంతలోనే లేడీ డాక్టరు ఆదరా బాదరాగా ఇవతలికి వచ్చి నీళ్లు నమిలింది.

'ఆ అమ్మ పరిస్థితి ఏమి బాగాలేదు. స్పృహ తప్పి పడిపోయింది. ఇప్పుడే ఒక ఇంజక్షను ఇచ్చాను నాడి బాగా అందుకుంటే సరేసరి! లేకపోతే ముందుగానే తొందరగా ఆస్పత్రిలో జేర్చడం మంచిది.'

'ఇంతవరకు వస్తుందేమో అని నేను ముందే అనుకున్నాను. కాని నా మాట వినిపించుకుంటేనా? ఏమిచెయ్యను? నా ఖర్మ! ఈ ఆడ డాక్టర్లంతా ఇంతే!'

మనస్సులో సణుక్కుంటూ రావు టాక్సీ కోసం గబగబా వీధిలోకి పరుగెత్తాడు. ఆ తొందరలో బురదలో కాలుజారి పడవలసిందే! కాని నిలువదొక్కుకున్నాడు. ఎంత వెతికినా ఆ ముసురుల్లో అతని కెక్కడ టాక్సీ కనబడలేదు. అంతలోనే ఇంటిదగ్గర భార్య పరిస్థితి ఎలాగున్నదో అన్న ఆందోళన పట్టుకుంది. పోనీ, అవసరమయితే మళ్లీ వచ్చి టాక్సీ వెతకవచ్చునని నిశ్చయించుకుని తొందర తొందరగా ఇంటివేపు నడిచిపోయాడు. అప్పటికప్పుడే తెల్లవారేవేళ దగ్గర పడింది. ముసురు బాగా తగ్గింది. ఆవేళ కృష్ణాష్టమి. వీధి వీధి అంతా పండుగ హంగామాతో మేలుకుంది. ఇరుగు పొరుగమ్మలు కొందరు వాకిళ్లముందు కల్లాపి చల్లి ముగ్గులు పెడుతున్నారు. రావు భార్య పరిస్థితి తలుచుకుని ఉసూరుమని నిట్టూర్చి 'కిందటి పండుగనాడు అందరం సుఖంగా ఉన్నాము. ఈనాడేమి పుట్టిములక రానున్నదో అని ఎంతో కంగారు పడ్డాడు. గబగబా ఇంట్లోకి వెళ్లి 'ఎలాగుంది పరిస్థితి?' అని ఎంతో ఆత్రంగా అడిగాడు.

డాక్టరమ్మ తలుపోరగా ఉంచి ఇవతలికి వచ్చి మరి ప్రాణభయం లేదు! నాడి అందుకుంది. కాని ఇంకా బాగా స్పృహ రాలేదు. మొగపిల్లవాడు కలిగాడు. ఎందుచేతోగాని ఇంకా ఏడవడం లేదు.?' అని ఒక్క గుక్కలో చెప్పి క్షణంలో లోపలికి వెళ్లిపోయింది వాసుదేవరావు ఒకటి రెండు నిమిషాలపాటలాగే నిర్ఘాంతపడి నిలుచున్నాడు. అంతలోనే అతని శ్రుతి కుహరాలలో బంగారు మువ్వల గలగలలా పసిపాప ఏడుపు ప్రతిధ్వనించింది. సంతోషం పట్టలేక ఒక్క అంగలో పురిటి గది గుమ్మంముందు నిలుచున్నాడు.

చుట్టూరా మూగిన చీకటినించి, పాతకాలపు బూజులలోనించి బయటపడిన దీపకాంతి పొత్తిళ్లలో ఉన్న ఆ పసిపాప ముఖంమీద అలవోకగా ప్రసరించింది. ఆ చిన్నారి పసికందు ఈ లోకంలో వ్యాపిస్తున్న దురన్యాయాలు, దౌర్జన్యాలు పూర్తిగా తొలగించివేయాలని పిడికిళ్లు రెండు గట్టిగా అదిమిపట్టి అటు ఇటు వూగిస్తున్నాడు. దుర్మార్గులతో పోరాడుతూ గట్టి గావుకేక పెడుతూన్నట్టు గొంతెత్తి అరుస్తూ హెచ్చరిస్తున్నాడు. అతిలోక మార్దవంతో అరుస్తూ, సౌందర్యంతో తొణికిసలాడుతున్న ఆ పసిపాపకేసి చూడగానే రావు మనస్సులో కలకల లాడుతున్న పీడ కలలన్నీ క్షణంలో పటాపంచ లయినాయి. పండుగనాడు పుట్టిన ఆ మగపిల్లవాడివల్ల మున్ముందు కష్టాలన్ని గడిచి గట్టెక్క గలనని అత డెంతయినా మురిసిపోయాడు. ఆశ కాక మనిషికీ లోకంలో వేరొక గట్టి ఆసరా ఏమి ఉంది! అదే నిమిషంలో సోమిదేవమ్మ అరమూత కన్నుగవతో ముత్యంవంటి చిరునవ్వుతో భర్తకేసి, పాపకేసి తిరిగి అతని సంతోషం సరిసమానంగా పంచుకుంది. ఆనాటి పండుగ కోలాహలంతో వీధివీధి అంతా కలకలలాడింది! ★